# Sakshi

## 60 Gigawatts Wind power till 2022

**Date: 17/11/2016 | Edition: Hyderabad | Page: 15 | Source: Bureau | Clip size (cm): W: 12 H: 5**

**Clip: 1 of 1**

### 2022 నాటికి 60 గిగావాట్ల పవన విద్యుత్



**హైదరాబాద్, బిజినెస్ బ్యూరో:** పవన విద్యుత్ సామర్థ్యం 2022 నాటికి 60 గిగావాట్లకు చేర్చాలన్న ప్రభుత్వ లక్ష్యం సాధ్యమేనని ఇండియన్ విండ్ టర్బైన్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ తెలిపింది. అయితే ప్రభుత్వం సోలార్ రంగానికే ప్రాధాన్యత ఇస్తోందని అసోసియేషన్ సెక్రటరీ జనరల్ డి.వి.గిరి బుధవారమిక్కడ మీడియాకు తెలిపారు. 'సీఈఆర్‌సీ మార్గదర్శకాలను అన్ని రాష్ట్రాలూ అనుసరించాలి. కాంపిటీటివ్ బిడ్డింగ్ విధానం బ్రెజిల్, దక్షిణాఫ్రికాలో మాత్రమే విజయవంతమైంది. ఆ విధానాన్ని అధ్యయనం చేసి భారత్‌లోనూ అమలు చేయాలి. టర్బైన్ తయారీలో ఉన్న 21 కంపెనీలు రూ.25,000 కోట్ల పెట్టుబడులు చేశాయి. బ్లేడ్లు, టవర్లు వంటి విడిభాగాల తయారీ రంగంలో రానున్న రోజుల్లో కొత్త పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది' అని వివరించారు.